జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 26 మార్చి 2026 పేజీలు : 14






2 లో..

## వినియోగదారుల మన్ననలు పొందాలి

# నల్గొండ జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పిజి
# గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదు

**ఆందోళనతో వినియోగదారులు**
**ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయవద్దు**
**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్గొండ మార్చి 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లాలో ఎల్పిజి గ్యాస్, పెట్రోలు, డీజీల్ కు ఎలాంటి కొరతలేదని, అందువల్ల జిల్లా ప్రజలు ఆందోళనతో అధిక మొత్తంలో పెట్రోల్, డీజిల్ గ్యాస్ కొనుగోలు చేయవద్దని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పెట్రోల్ బంకుల వద్ద పెట్రోలు, డీజిల్ కొరత ఉందని, అంతేకాకుండా ఎల్పిజి కొరత ఉందంటూ సోషియల్ మీడియాలో వార్తలు వచ్చిన నేపథ్యంలో ఎల్ పి జి, పెట్రోల్ ,డీజిల్ సరఫరా పై బుధవారం అయన పౌరసరఫరాల అధికారులు, పెట్రోల్, డీజిల్, ఎల్ పి జి సరఫరా దారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లాలో సరిపడినంత పెట్రోల్, డీజిల్ తో పాటు, ఎల్ పి జి గ్యాస్ నిలువలు ఉన్నాయని, అయితే ...మిగతా 2లో

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట కలెక్టరేట్ మార్చి 25(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశంలో వెబేక్స్ ద్వారా జిల్లా ఎస్పీ కె.నరసింహతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ...మిగతా 2లో

# కోదాడలో మున్సిపల్ మెరుపుదాడులు

**హోటళ్లు, మటన్ షాపులపై కఠిన చర్యలు -- రూ.9 వేల ఫైన్లు**




2

# సమృద్ధిగా భూగర్భ జలాలు

**నాంపల్లి, మార్చి,25(ప్రజా జ్యోతి);** మండల కేంద్రంలోని నాంపల్లి పట్టణ శివారులోని శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి దేవాలయ వ్యవసాయ భూమిలో నాంపల్లి సింగిల్ విండో డైరెక్టర్, వేణుగోపాలస్వామి భక్తుడు బెల్లి సత్తయ్య యాదవ్ స్వామి వారి ఆలయ భూమిలో 410 ఫీట్ల లోతు బోరు బావి తవ్వించగా, భూగర్భ జలాలు సమృద్ధిగా వచ్చాయి. బోర్ బావి నుండి సమృద్ధిగా భూగర్భ జలాలు రావడంతో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం బోరుబావి వద్ద కొబ్బరికాయ కొట్టారు.బోర్ బావిలో 55 లోతు వరకు కేసింగ్ పైపు వేయించడం జరిగింది. అనంతరం సీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి చత్రపతి యాదయ్య, నాంపల్లి వెంకట రాములు, కప్పెర వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కోదాడలో మున్సిపల్ మెరుపుదాడులు

## హోటళ్లు, మటన్ షాపులపై కఠిన చర్యలు -- రూ.9 వేల ఫైన్లు




**కోదాడ టౌన్, మార్చి25 (ప్రజా జ్యోతి):**

కోదాడపట్టణంలో పరిశుభ్రత నిబంధనలను ఉల్లంఘిస్తున్న హోటళ్లు, మటన్ షాపులపై కోదాడ మున్సిపల్ అధికారులు బుధవారం మెరుపుదాడులు నిర్వహించారు. మున్సిపల్ అధికారితో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ బృందం అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టి అనేక లోపాలను గుర్తించిం.పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం, ఆహార పదార్థాలను అశుభ్ర పరిస్థితుల్లో నిల్వ చేయడం, వ్యర్థాలను సరైన విధంగా పారవేయకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియమాలను పాటించని హోటళ్లు, మటన్ షాపుల యజమానులకు జరిమానాలు విధించారు.మొత్తం మీద రూ.9 వేల మేర ఫైన్లు విధించినట్లు అధికారులు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమాలు కొనసాగితే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ దాడులు కొనసాగుతాయని, వ్యాపారులు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ అధికారులు సూచించారు. వారి వెంట సీనియర్ అసిస్టెంట్ రాజయ్య, జవాన్లు రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 25(ప్రజాజ్యోతి):**

వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వారి మన్ననలను పొందాలని పట్టణ ప్రముఖులు శంకరాచారి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ సమీపంలో శ్రీ  అని మొబైల్ షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు.యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదిగి ఆదర్శంగా నిలవాలని అన్నారు.యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ,మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, నిర్వాహకులు బి.సురేష్,అజయ్,నరేష్,శ్రీకాంత్,మధు,వీరేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ  జిల్లాలో ఉన్న ఆరు ఇసుక రిచ్ లలో అక్రమ ఇసుక రవాణా వాహనాలు పట్టుబడితే బైండవర్ కేసులు నమోదు చేసి జరిమానా విధించాలని ఆదేశించారు.ప్రతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో ఇసుక అందించుటగాను ఆన్ లైన్ లో నమోదు చేపించాలని,ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత రాకుండా చూడాలని సూచించారు.జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి పోలీస్,రెవిన్యూ,మైనింగ్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక మొబైల్ టీంను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ టీమ్ జిల్లాలోని ఇసుక రిచ్ లో పర్యటిస్తూ అక్రమ ఇసుక రవాణాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో 729 ఆమోదం పొందిన ఇసుక ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు అంటించాలని పేర్కొన్నారు.సీసీ,ఏఎన్పిఆర్ కెమెరా పర్యవేక్షణతో పాటు ప్రతి సాండ్ టాక్సీ రీచ్‌లో 24 గంటల పర్యవేక్షణ కోసం హైఎండ్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఏదైనా అనధికార వాహనం కెమెరాలో గుర్తిస్తే ఆ వాహనాన్ని బ్లాక్ చేయబడుతుందని అన్నారు.సీసీ కెమెరాతో అమర్చబడిన మొబైల్ వాహనం ద్వారా రీచ్ పరిసర ప్రాంతాలలో నిరంతరం సంచరిస్తూ అక్రమ ఇసుక రవాణాను తక్షణమే గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు.తహసీల్దార్లు వారానికి కనీసం రెండు సార్లు రీచ్‌లను తప్పనిసరిగా సందర్శించాలని అన్నారు.ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 1 నుండి ఇసుక సరఫరాకు మ్యాన్యువల్ ఉండదని,ఆన్ లైన్ ట్రాన్సిస్ట్ పాస్ సిస్టమ్,మన ఇసుక వాహనం ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.గ్రామపంచాయతీ సెక్రటరీ ఇసుక ఎంత కావాలో నిర్ధారిస్తే,సంబంధిత తహసిల్దార్ పర్యవేక్షణలో ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తారని వెల్లడించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, రెవెన్యూ డివిజనల్ అధికారి వేణు మాధవరావు,మైనింగ్ ఏడి విజయ రామారావు,డిపిఓ యాదగిరి,జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి బాలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పిజి గ్యాస్ కు ఎలాంటి కొరత లేదు

## ఆందోళనతో వినియోగదారులు ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయవద్దు

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

వినియోగదారులు వదంతులను నమ్మి ఆందోళనతో ఎక్కువ మొత్తం కొనుగోలు చేస్తున్నారని అలా చేయవద్దని ఆయన కోరారు. సరిపోయినంత పెట్రోల్, డీజిల్, ఎల్ పి జి నిలువలు ఉన్నందున పెట్రోల్ , డీజిల్ బంకులు, ఎల్పిజి సరఫరా గోడౌన్ ల వద్ద ఎలాంటి  నో స్టాక్ బోర్డులు పెట్టకూడదని చెప్పారు. ఎల్పిజి గ్యాస్, పెట్రోల్, డీజిల్ సక్రమ సరఫరాకై పోలీసులతో పాటు, గ్రామ పాలనా అధికారులు, కారోబార్లతో పెట్రోల్ బంకులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాదారులకు జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. ఎల్పిజి సిలిండర్ల సరఫరాను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, ఎల్పిజి స్టాక్  నియంత్రణలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే పెట్రోలు, డీజిల్ కు  కూడా ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయమై జిల్లాలోని ఇంధన సరఫరాదారులు వారి డీలర్లకు కూడా అవగాహన కలిగించాలని, రానున్న మూడు, నాలుగు రోజులు అతి ముఖ్యమని, ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో ఎల్పిజి, పెట్రోల్, డీజిల్ సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని  ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ పెట్రోల్, డీజిల్, ఎల్పిజి సక్రమ సరఫరాకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆర్డీవోలు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు మాట్లాడారు.

# శ్రీ శ్రీ శివరామ ఆలయ క్షేత్రంలో ఆదాయం వ్యయ వివరాలు

**మునుగోడు, మార్చి,25,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శివరామ ఆలయ క్షేత్రంలో 2020 , 2026,వరకు వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఆదాయ లెక్కలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా శివరామ ఆలక్షేత్ర కమిటీ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి పత్రిక మీడియా సమావేశంలో మాట్లాడుతూ దాతల సహకారాలతో గుడికి ఎంతో అభివృద్ధి పనులు చేశామని గుడికి సంబంధించి ఆధునిక వసతులను గుర్తుంచుకోని గుడిని ఎంతో అభివృద్ధిగా తీర్చిదిద్దామని మా మీద వచ్చిన అపనిందలకు అనవసరమైన రాజకీయ బురద చల్ల వద్దని మేము చేసిన కార్యక్రమా లు కు ఖర్చులు పోగా మరియు నిలువ ఉన్న డబ్బులు 57 వేల 20 8 రూపాయలు బ్యాంకులో జమ చేయడం జరిగింది  మమ్మల్ని ఇన్ని రోజులు గా ఆదరించిన గ్రామ ప్రజలు మరియు దాతలు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ  ఆలయ కమిటీ నిర్ణయంతో తమ రాజీనామా పత్రాన్ని సర్పంచ్ పాలకూరి రమాదేవినరసింహ గౌడ్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్వాయి యాదగిరి రెడ్డి, ఎడవెల్లి సురేష్,  ప్రమోద్, కంచర్ల వెంకన్న, యాదయ్య, సింగం గిరి, సైదులు, నరసింహ, శంకరయ్య , ఎర్ర సాని సైదులు, శంకర్, తదితరులు పాల్గొన్నారు



# మొదటి ప్రయత్నంలోనే 100% విజయం - నాలెడ్జ్ పాఠశాల విద్యార్థుల అద్భుత ప్రతిభకు నిదర్శనం







**గరిడేపల్లి,మార్చి 25(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామంలో ఉన్న నాలెడ్జ్ పాఠశాల విద్యార్థులు తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి అద్భుతమైన ఫలితాన్ని నమోదు చేశారు.మంగళవారం సాయంత్రం విడుదలైన ఫలితాల్లో పాఠశాల ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే ఈ ఘన విజయాన్ని సాధించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదిమల్ల గోపి మాట్లాడుతూ, విద్యార్థులు ఎంతో కష్టపడి శ్రమించి ఈ విజయం సాధించారని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి అవసరమైన మార్గదర్శకత అందిస్తూ, గురుకుల ప్రవేశ పరీక్షకు తగిన విధంగా సన్నద్ధం చేసిన ఉపాధ్యాయుల కృషి అమోఘమని అభినందించారు.అలాగే ఈ విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ఫలితాల్లో అర్హత సాధించిన విద్యార్థులు అమరవరపు హేమంత్,చిలకమర్రి మధుసూదనా చారి,మర్రి మనీష్ గా గుర్తింపు పొందారు.వీరి ప్రతిభ పాఠశాలకే గర్వకారణంగా నిలిచింది.ఈ విజయం ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణగా నిలుస్తుందని యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో శైలజ ప్రతాప్, నారాయణమ్మ,స్వాతి,కళ్యాణి, నాన్-టీచింగ్ సిబ్బంది నా గయ్య, లింగమ్మ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఆరో వార్డులో సమస్యలు తీరుస్తాం

## ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్

**ఆలేరు మార్చి 25 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ ఆరో వార్డు బహదూర్ పేటలో ఉన్న సమస్యలను తొందర్లోనే తీరుస్తానని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఆరో వార్డులో మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, కూళ్ల సిద్ధులు, కుండే సంపత్, వట్టిపల్లి లక్ష్మణ్, కుల జాంగిర్, వట్టిపల్లి సిద్ధిరాజు, ముదిగొండ శ్రీకాంత్, దూడల రాజశేఖర్, పర్శ నరేష్, గజరాజు ప్రకాష్, యుత పవన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట పార్లమెంట్ స్థానం, ఉమ్మడి జిల్లా ప్రజల దశాబ్దాల కల!

## మూడు జిల్లాలు,మూడు పార్లమెంట్ స్థానాలు కావాలి!

## సూర్యాపేట కేంద్రంగా కొత్త లోక్‌సభ స్థానం ఏర్పాటుకు పెరుగుతున్న డిమాండ్

## పరిపాలన సౌలభ్యం కోసం జిల్లా కేంద్రంగా సూర్యాపేట సరే..

## మరి పార్లమెంట్ స్థానం సంగతేంటి?

## ఉమ్మడి జిల్లాలో 29 లక్షలు దాటిన ఓటర్ల సంఖ్య


## భౌగోళికంగా, పరిపాలనా పరంగా సూర్యాపేటే కీలకం

## కోదాడ, హుజూర్ నగర్ ప్రజల సుదూర ప్రయాణాలకు ముగింపు పడేనా?

## నియోజకవర్గాల పునర్విభజనపైనే అందరి కళ్లు

**కోదాడ రూరల్, మార్చి 25 ( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన తర్వాత పరిపాలన ప్రజలకు చేరువైనప్పటికీ, పార్లమెంటు స్థానాల విషయంలో మాత్రం పాత పద్ధతే కొనసాగుతోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాను నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలుగా విభజించిన గత ప్రభుత్వం, పాలనను క్షేత్రస్థాయికి తీసుకెళ్లింది. అయితే, ప్రస్తుతం నల్లగొండ మరియు భువనగిరి కేంద్రాలుగా




మాత్రమే పార్లమెంటు స్థానాలు ఉండటంతో, సూర్యాపేట జిల్లా ప్రజలకు పార్లమెంటు ప్రాతినిధ్యం దూరమవుతోందనే చర్చ జోరందుకుంది. సూర్యాపేటను కేంద్రంగా చేసుకుని కొత్త పార్లమెంటు స్థానాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఇప్పుడు బలంగా వినిపిస్తోంది.

### భారీగా పెరిగిన ఓటర్ల గణాంకాలు:

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య అసాధారణంగా పెరిగింది. అధికారిక లెక్కల ప్రకారం మొత్తం ఓటర్ల సంఖ్య 29 లక్షలు దాటింది.అత్యధికంగా: తుంగతుర్తి (2,56,642), మునుగోడు (2,53,182), దేవరకొండ (2,51,428) నియోజకవర్గాలు లక్షలాది ఓటర్లతో ఉన్నాయి.?సూర్యాపేట జిల్లాలో,సూర్యాపేట (2,42,199), కోదాడ (2,42,746), హుజూర్ నగర్ (2,48,766) నియోజకవర్గాల్లో కూడా ఓటర్ల సంఖ్య భారీగా ఉంది.ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న ఓటర్లకు కేవలం రెండు పార్లమెంటు స్థానాలు సరిపోవని, ప్రాతినిధ్యం పెరగాలంటే సూర్యాపేట మూడవ కేంద్రం కావాలని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

### విభజన సూత్రం ఇక్కడ ఎందుకు వర్తించదు

”జిల్లాలు విడిపోయినప్పుడు పార్లమెంట్ స్థానాలు ఎందుకు పెరగకూడదు?” అన్నదే ఇప్పుడు సూర్యాపేట ప్రజల ప్రధాన ప్రశ్న. జనాభా ప్రాతిపదికన చూసినా, ఓటర్ల సంఖ్య పరంగా చూసినా సూర్యాపేట అన్ని అర్హతలను కలిగి ఉంది. సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్, తుంగతుర్తి, నకిరేకల్ వంటి నియోజకవర్గాలను కలిపి ఒక పార్లమెంట్ స్థానంగా ఏర్పాటు చేస్తే అటు నల్లగొండ, ఇటు భువనగిరి స్థానాలపై కూడా ఒత్తిడి తగ్గుతుంది.2026లో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన జరగనుంది. ఆ సమయంలో తెలంగాణలో లోక్‌సభ స్థానాల సంఖ్య 17 నుండి పెరిగే అవకాశం ఉంది. అలా పెరిగిన పక్షంలో ప్రభుత్వం సూర్యాపేటను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలని స్థానిక మేధావులు కోరుతున్నారు. జిల్లా కేంద్రంగా ఎదిగిన సూర్యాపేటలో ఎంపీ కార్యాలయం, కేంద్ర ప్రభుత్వ విభాగాలు ఏర్పాటైతే ఈ ప్రాంతం మరింత పారిశ్రామికంగా, ఆర్థికంగా వృద్ధి చెందుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.?ప్రజా ఆకాంక్షలు నెరవేరాలంటే రాజకీయ పక్షాలు అతీతంగా ఏకమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది.

# విత్తనాల సాగువలన కలిగే దుష్పరిమానామాలపై అవగాహన

**ఆలేరు మార్చి 25 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో కలుపు మందు నిరోధక పత్తి విత్తనాల సాగువలన కలిగే దుష్పరిమానాలపై పోలీస్ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు ఎస్సై వినయ్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ రైతులు కలుపు మందు నిరోధక పత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని ఎవరైనా అటువంటి విత్తనాలు అమ్మిన కొన్న చట్టరిత శిక్షర్లని తెలియజేశారు. వీటిని అమ్మిన మరియు కొనుగోలు చేసిన వ్యక్తుల వివరాలను తెలిసినవారు పోలీసు మరియు వ్యవసాయ శాఖకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివకుమార్, పోలీస్ సిబ్బంది రైతులు సిద్ధులు ,గోపాల్ రెడ్డి ,మల్లయ్య ,శ్రీశైలం, సిద్ధులు ,నాగిరెడ్డి ,నరసయ్య ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్లకు కనీస వేతనం, చట్టబద్ధ హక్కులు కల్పించాలి

## సిఐటియు జిల్లా నాయకుడు ఎస్ కె యాకుబ్

**గరిడేపల్లి,మార్చి 25(ప్రజా జ్యోతి):**

ఆశా వర్కర్లకు కనీస వేతనం, చట్టబద్ధ హక్కులు కల్పించాలని సిఐటియు జిల్లా నాయకుడు ఎస్ కె యాకుబ్ డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ నరేష్ కి గురువారం అంబేద్కర్ విగ్రహం ధర్నా నిర్వహిస్తున్నట్లు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18,000 ఇవ్వాలని కోరారు. ఆశా వర్కర్లకు రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 ఏళ్లుగా పేదలకు నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు.వీరిలో ఎక్కువ మంది మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందినవారని తెలిపారు.అయితే ఇప్పటికీ వారికి చట్టబద్ధత,కనీస సౌకర్యాలు లేకపోవడం,అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.కనీస గ్యారంటీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో 15 రోజులపాటు జరిగిన సమ్మె సమయంలో




ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేర్చలేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు పెంచుతామని చెప్పి రెండు సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదని యాకూబ్ ఆరోపించారు.ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ల కోసం రేపటి నుండి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు కడప నాగమణి, సైదమ్మ,ఎం.ఉమా,పోలేపల్లి బువ్వమ్మ,స్వర్ణ,ధనలక్ష్మి,భవాని, ప్రమీల,పద్మలక్ష్మి,జయమ్మ, అశ్విని,వెంకటమ్మ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వ్యక్తులను ఓటరుగా నమోదు చేయాలి

## ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే ను పారదర్శకంగా నిర్వహించాలి

## ఓటర్ నమోదుపై శిక్షణ లో తహసీల్దార్ శ్రీనివాస్

**మిర్యాలగూడ, మార్చి 25,( ప్రజాజ్యోతి ):**

అర్హులైన వ్యక్తులను ఓటరుగా నమోదు చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు సహాయ ఓటరు నమోదు అధికారి, మిర్యాలగూడ తహసీల్దార్ పి. శ్రీనివాస్. మిర్యాలగూడ ఓటర్ నమోదు అధికారి మరియు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు, ప్రత్యేక సమగ్ర సర్వే (సర్) తదితర విషయాలపై బుధవారం బూత్ లెవెల్ ఆఫీసర్స్, బూత్ లెవెల్ సూపర్వైజర్స్ కు శిక్షణ కార్యక్రమం స్థానిక రైతు వేదిక నందు నిర్వహించారు.ఈ సందర్భంగా సహాయ తహశీల్దార్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోనిఅధికరణ 324,325,326ప్రకారము ఎన్నికల సంఘ నియమా వళినిఅనుసరించి ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే ఆధారంగా ప్రతి ఓటర్ యొక్క పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు.



1987కు ముందు ఓటరుగా నమోదు అయినటువంటి వ్యక్తులకు ఎటువంటి డాక్యుమెంట్స్ అవసరం లేదని 1987 నుండి 2004 మధ్యలో ఓటర్ గా నమోదు కావాలి అన్నప్పుడు తల్లి లేదా తండ్రి యొక్క ఏదేని ఆధార పత్రాన్ని జతపరచాల్సి ఉండేదాన్నారు.2004 తర్వాత ఓటరుగా నమోదు అయిన వారు తల్లి మరియు తండ్రి యొక్క ఆధార పత్రాలను జత చేయాలని ఈ విషయాలను తెలియజేయడం కోసం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి బి ఎల్ ఓ లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ప్రతి బిఎల్ఓ తమ ప్రాంతంలో ఉన్న అన్ని విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండి ఫామ్ 6,7,8 లకు సంబంధించిన ఓటర్ల నమోదు పై అవగాహన ఏర్పరచుకొవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని, పరిపూర్ణమైన ఓటర్ల జాబితాను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నాయబ్ తహసీల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్,జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, అంబటి శ్రీను, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది రామకృష్ణ ,పవన్ సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో ఘనంగా గోరింటాకు పండుగ

గరిడేపల్లి,మార్చి 25 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహిళా భక్తులు గోరింటాకు పండుగను ఘనంగా నిర్వహించారు.సీతారాముల కళ్యాణాన్ని పురస్కరించుకొని పసుపు చిట్లించడం,పరస్పరం గోరింటాకు పెట్టుకోవడం వంటి సాంప్రదాయ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో జరిగాయి.కళ్యాణానికి ముందే ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహించడం ఈ ఏడాది ప్రత్యేకతగా నిలిచింది. తలంబ్రాలను మహిళలు ముందుగానే సిద్ధం చేశారు. ఆలయ చైర్మన్ పెండెం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అర్చకులు సుదర్శన ‾ ఆచార్యులు,మహిళా భక్తులు పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్‌కు కొత్త కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**ఆలేరు మార్చి 25 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి మరియు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో నూతన బార్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు ప్రశాంతంగా, ఏకాభిప్రాయంతో జరిగాయి. అధ్యక్షునిగా కొంతం ప్రసాద్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షునిగా రావుల రవీందర్ బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన కార్యదర్శిగా తోటకూర రాజు, సహకార కార్యదర్శిగా సుపరి సంపత్ కుమార్, కోశాధికారిగా పారునంది రవికుమార్ ఎంపికయ్యారు. స్పోర్ట్స్ మరియు కల్చరల్ కార్యదర్శిగా సామల రమేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మొరిగాడి కృష్ణ, పూల గురుమూర్తి, లోకేశ్వరి, సంగీత, పల్వార్, అనీఫా, మొబైన్ సభ్యులుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చింతకుంట్ల పాఠశాలలో స్వపరిపాలన వేడుకలు

మల్లేపల్లి, మర్చి 25,(ప్రజాజ్యోతి):

నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల (దేశ్‌ముఖ్ వారి కుంట) గ్రామంలోని పాఠశాలలో ‘స్వపరిపాలన దినోత్సవం’ వేడుకలు ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.విద్యార్థులు వివిధ సబ్జెక్టుల టీచర్లుగా మారి తమ ప్రతిభను చాటుకున్నారు. యేకుల రియాన్షి మ్యాథ్స్ టీచర్‌గా వ్యవహరిస్తూ ప్రత్యేకంగా కారులో పాఠశాలకు చేరుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఆత్మవిశ్వాసం కార్యక్రమానికే హైలెట్‌గా నిలిచింది. యేకుల ఆయన్ గణితంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించగా, యేకుల నవ్య తెలుగు ఉపాధ్యాయురాలిగా చక్కని భాషా పరిజ్ఞానంతో అలరించింది. యేకుల తరుణి ఇంగ్లీష్ టీచర్‌గా బాధ్యతలు నిర్వర్తించగా, వర్షిణి కూడా మ్యాథ్స్ టీచర్‌గా విద్యార్థులకు పాఠాలు బోధించింది.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయిని అవని, ఉపాధ్యాయురాలు భూలక్ష్మి



పర్యవేక్షణలో క్రమశిక్షణగా జరిగింది. వేడుకను చూసేందుకు తల్లిదండ్రులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి బోధిస్తున్న తీరును చూసి గ్రామస్తులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

# ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 25(ప్రజాజ్యోతి):ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీరామలింగేశ్వర త్రిశక్తి సహిత అయ్యప్ప ఆంజనేయ స్వామి వారి దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ కుమార్ శర్మ అన్నారు.బుధవారం ఆ దేవాలయంలో యామా వర్షిత ఆధ్వర్యంలో యామా సుధాకర్ అరుణ దంపతులు అయ్యప్ప స్వామి వారికి ఘనంగా అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యామా సుధాకర్ అరుణల కుమార్తె వర్షిత తనకు వచ్చిన ఉద్యోగంలో మొదటి శాలరీతో దేవాలయంలోని అయ్యప్ప స్వామి వారికి అభిషేక పీఠం, పరమశివునికి నిత్య మకర తోరణం, వార్షిక మకర తోరణమును అందజేసినట్లు తెలిపారు.ఉగాది పండుగ తర్వాత వచ్చిన మొదటి బుధవారం సందర్భంగా వర్షిత తన తల్లిదండ్రులతో కలిసి అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించినట్లు తెలిపారు.ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత, ఉత్సాహం లభిస్తాయని అన్నారు.వర్షిత,శశాంక్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ అనంతుల గణేష్,అనంతుల సూర్యనారాయణ, అనంతుల దుర్గాప్రసాద్,అనంతల శ్రీనివాస్, అనంతుల యుగేందర్,అర్చకులు దుర్గాప్రసాద్ శర్మ, సిబ్బంది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల నిరసనకు విద్యుత్ బి సి, ఓసి సంఘాల మద్దతు

**మిర్యాలగూడ, మార్చి 25,( ప్రజాజ్యోతి ):**

విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికుల నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు విద్యుత్ బిసి, ఓసి ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ప్రకటించారు. బుధవారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన కోరికల సాధన కోసం చేపట్టబోయే నిరసన కార్యక్రమానికి మద్దతు తెలపాలంటూ ఆ సంఘం నాయకులు రామయ్య, ఆదిరెడ్డి లు కోరడంతో బిసి, ఓసి అసోసియేషన్ సభ్యులు తమ మద్దతు ప్రకటించారు. ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారం శ్రీనివాస్, హరికిషన్, చిరంజీవి, గౌస్, ఆర్టిజన్ ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.




# సంస్థాన్ నారాయణపురం మండలంలో... శ్రీరామనవమికి ముస్తాబైన దేవాలయాలు

**రాచకొండలో 700 ఏళ్ల క్రితం పద్మనాయక రాజులు నిర్మించిన రామాలయం**

**మండల కేంద్రంలో దశమ వార్షికోత్సవాలకు సిద్ధమైన రామలింగేశ్వరాలయం**









**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 25, (ప్రజాజ్యోతి) : శ్రీరామనవమి ఉత్సవాలకు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో పలు గ్రామాలలోని రామాలయాలు, రామలింగేశ్వర దేవాలయాలు సీతారాముల కళ్యాణం ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. రాచకొండలో 700 సంవత్సరాల క్రితం నాటి రేచర్ల పద్మనాయక రాజులు నిర్మించిన అనేక దేవాలయాలలో రామాలయం ప్రసిద్ధమైనది. అక్కడ నాటి నుంచి నేటికీ శ్రీరామనవమి కి ఉత్సవాలు నిర్వహించడం, సీతారాముల కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ ఉత్సవాలకు యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలో చెందిన వారే కాకుండా హైదరాబాద్ నుంచి అనేకమంది భక్తులు వచ్చి కళ్యాణోత్సవాలలో పాల్గొంటారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రామలింగేశ్వర స్వామి పురాతన దేవాలయాన్ని 10 సంవత్సరాల క్రితం పునర్నిర్మాణం కావించారు. ఈ సంవత్సరం దేవాలయానికి ప్రత్యేకంగా రంగులు వేసి దశమ వార్షికోత్సవ జాతర ఉత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాములు సాగర్ ప్రకటించారు. అలాగే మండలంలోని గుజ్జ, పుట్టపాక, సర్వేల్, వావిళ్ళపల్లి, జనగాం, గుడిమల్కాపురం గ్రామాలలో ఉన్న దేవాలయాలలో శ్రీరామనవమి కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీలు, గ్రామ ప్రజలు, భక్తులు సిద్ధమయ్యారు. ఈనెల 26న పూజలతో ఉత్సవాలు ప్రారంభించి, 27న ఘనంగా కళ్యాణోత్సవాలను నిర్వహిస్తారు. 28న దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను గ్రామాలను ఊరేగింపు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించి ఉత్సవాలను ముగిస్తారు.

# ఫణిగిరి గ్రామపంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ అందజేత

**- ఎర్ర నరసయ్య జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం**

**నాగారం మార్చ్ 25 ప్రజా జ్యోతి.**

కీర్తిశేషులు ఎర్ర నరసయ్య జ్ఞాపకార్థంగా ఎర్ర సావిత్రి, ఎర్ర యాదగిరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఫణిగిరి గ్రామానికి ఒక సేవా కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామంలో ఎవరైనా మరణించిన సందర్భాల్లో మృతదేహాన్ని భద్రపరచేందుకు ఉపయోగపడే విధంగా రూ. 53,000 విలువ గల ఫ్రీజర్ బాక్స్‌ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫణిగిరి గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అత్యవసర సమయంలో ఉపయోగపడే ఈ ఫ్రీజర్ బాక్స్ ను అందజేయడం ఒక మంచి సేవా కార్యక్రమమని తెలిపారు. ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రామిరెడ్డి, పానుగంటి నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ భాను ప్రకాష్, ఎండోమెంట్ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, నాతి వెంకన్న, ఆలకుంట్ల బాలకృష్ణ, విశాఖ విద్యాసాగర్ రెడ్డి, విశాఖ వెంకట్ రెడ్డి, మందుల వెంకన్న, యాట భాస్కర్, ఆలకుంట్ల వెంకన్న, చుక్క మల్లేష్, పండుగ లింగయ్య, రావుల లింగయ్య, వంగూరి అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామంలోని వార్డు సభ్యుల1వ వార్డు నుంచి కల్లట్లపల్లి మనోజ్, 4వ వార్డు సభ్యురాలు లలిత యాకయ్య, 5వ వార్డు సభ్యుడు కడియం నరేష్, 6వ వార్డు సభ్యుడు అందే బాలరాజు, 7వ వార్డు సభ్యురాలు దాసరి విమల కనకయ్య, 8వ వార్డు సభ్యురాలు రావుల యాదమ్మ సత్తయ్య, 9వ వార్డు సభ్యుడు యాట సంతోష్, 12వ వార్డు సభ్యులు భాషమల్ల బాబురావు, భాషమల్ల సందీప్ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# కొత్తగూడెంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 25, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామంలో 20 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను బుధవారం గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య ప్రారంభించారు. ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న ఈ రోడ్డును నిర్మిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. జెడ్పీ రోడ్డు నుంచి బాలగోని భూపాల్ గౌడ్ ఇంటి వరకు ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు. రోడ్డు నిర్మాణానికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి గ్రామ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ, వార్డు సభ్యులు గుర్రం రమేష్, బాలగోని మల్లేష్ గౌడ్, నీళ్ల అరుణ, రొమ్ముల సత్యం, గణం శివశంకర్, రాచకొండ మనమ్మ, సుర్కంటి జనార్దన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన డ్రైవర్ కుటుంబానికి 74 వేలు అందించిన తోటి డ్రైవర్లు



**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 25, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన లారీ డ్రైవర్ చెరుకుపల్లి శ్రీశైలం కుటుంబానికి డ్రైవర్ల సంఘం 74 వేల రూపాయలను అందించారు. గత 20 సంవత్సరాలుగా లారీ డ్రైవర్లు అంతా కలిసి సారథి లారీ డ్రైవర్ల సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ సంఘంలోని సభ్యులు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి చేదోడుగా ఉండడానికి చందాల రూపంలో డబ్బులు జమ చేసి అందజేయడం ఆనవాయితీగా వస్తుంది. గత పది రోజులకు తం మరణించిన చెరుకుపల్లి శ్రీశైలం కుటుంబానికి బుధవారం సంఘం తరఫున ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం సైతం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య, లారీ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు అనంతల నరసింహ, సభ్యులు పెంబళ్ల నరసింహ, రాచకొండ కృష్ణయ్య, పరమేశ, రొమ్ముల శివకృష్ణ, కోడూరు పాండు, దిలీప్, చెరుకుపల్లి లింగస్వామి, గుదే నిఖిల్, కోడూరు నరసింహ, కోడూరు కుమార్, కొమ్ము ప్రవీణ్, రవీందర్, పెంబళ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పరురాలైన వివో ఏ పై అధికారులు చర్యలు తీసుకోవాలి.సంఘం సభ్యులు



**వేములపల్లి మార్చి 25(ప్రజా జ్యోతి ):-**

వేములపల్లి మండల పరిధిలో ని లక్ష్మీదేవిగూడెం వి ఓ ఏ ముత్యాల సరిత అవినీతి చేస్తుందని ఆమెపై చర్యలు తీసుకోవాలని సంఘం సభ్యులు బుధవారం విలేకరుల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా సంఘం సభ్య లు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నెలలో కలెక్టర్ కి ఆమె అక్రమాలపై ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయమై పిడి కి కూడా ఫిర్యాదు చేశామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జనవరి 30వ తారీఖున సిసి, ఏపిఎం, బి పి యం లు మా గ్రామానికి వచ్చి విచారణ జరిపినారు. ఈ విచారణలో విఓఏ తప్పు చేసిందని తేలినప్పటికీ సంఘం సభ్యులు అందరూ ఆమెను తొలగించాలని నిర్వహించిన సమావేశంలో చేతులెత్తామన్నారు. అదేవిధంగా తీర్మాణ పుస్తకంలో సంఘం సభ్యులు ఆమెను తొలగించాలని తీర్మానం చేసి సంతకాలు కూడా చేశామన్నారు. దీంతో విచారణకు వచ్చిన అధికారులు వివోఏఎన్ తొలగిస్తామని హామీ ఇచ్చి వెళ్లినారన్నారు. విచారణ అయిపోయిన మరుసటి రోజు నుండి ఆమెకు వ్యతిరేకంగా చేతులు లేపిన వారిపై వివోఏ ముత్యాల సరిత రాజకీయ అండదండలతో పాటు ఇన్చార్జి సిసి గోపి సహకారంతో సంఘం సభ్యురాలు అందరిని తీవ్ర పదజాలంతో దూషిస్తూ పదేపదే హెచ్చరిస్తూ కేసులు పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమె గత సుమారుగా ఆరు సంవత్సరాల నుండి సంఘం అధ్యక్షురాలుగా కొనసాగుతూ ఐకెపి సెంటర్లో పలు అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలు చూపించినప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని వాపోయారు. సంఘం సభ్యులుగా ఎన్నుకోవడం అందరి సమక్షంలో జరుగుతున్నప్పటికీ మాకు ఎటువంటి సమాచారం లేకుండా ఆమెకు నచ్చిన వ్యక్తిని ఎటువంటి తీర్మానం లేకుండా కార్యదర్శి అని తీర్మానం బుక్కులో ఎక్కించి తీర్మాన షరతులను ఉల్లంగించిందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ ప్రజా ప్రతినిధి, సిసి గోపి అండదండలతో సభ్యులకు తెలవకుండా ప్రభుత్వం నుంచి వచ్చే కోడిపిల్లల్లను తీసుకువచ్చి సంఘం సభ్యులకు తెలవకుండా ఒక్కొక్క పిల్లను 110 రూపాయలకు అమ్ముకొని సంఘం సొమ్మును దుర్వినియోగం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ముత్యాల రవి , పడిదెల లింగయ్య రైతులు ఐకేపీ సెంటర్లో వడ్లను పోసి కాంటాలు వేయించుకొని బస్తాలు లెక్కపెట్టి దిగుమతికి పంపారన్నారు. ఈ దిగుమతి ట్రక్ సీట్లో బస్తాలు తక్కువ వచ్చాయని ఆ రైతులకు చెప్పడంతో బాధకు గురైన రైతులు వచ్చి వివోఏ ను అడగగా వారిపై అక్రమ కేసులను పెట్టి బెదిరించిన సంఘటనలు కూడా ఉన్నా యని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా వివో ఏ ముత్యాల సరితపై అధికారులు చర్యలు తీసుకొని వివోఏ గ తొలగించాలని కోరుకుంటున్నామన్నారు.

# పెన్షనర్లకు గుదిబండగా వ్యాలిడేషన్ చట్టం

హాలియా,మార్చి25(ప్రజా జ్యోతి)

కేంద్రం దొడ్డి దారిన తెచ్చిన వ్యాలిడేషన్ చట్టంతో పెన్షనర్లకు కష్టాలు తప్పేలా లేవు.. కేంద్రం 2025 మార్చి25 న దొడ్డి దారిన పార్లమెంటులో ఆమోదించిన వ్యాలిడేషన్ చట్టం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు గుదిబండగా మారిన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అనుముల మండల శాఖ ఆధ్వర్యంలో తాహసిల్దార్ బి చందర్ రావు కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శి లు పి నరసింహారెడ్డి సాంబశివరావు లు మాట్లాడుతూ ఈ చట్టం అమల్లోకి వస్తే 2026 జనవరి 1కి ముందు పదవి విరమణ చేసిన ఉద్యోగులకు ఆ తరువాత విరమణ పొందిన పెన్షనర్లను వేరువేరుగా విభజించి వేతన సవరణ సంఘం సిఫారసులు ప్రయోజనాలు ఉంటాయని చెప్పడం అనుమానాలకు దారితీస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరు నెలలకు ఒకసారి ఇచ్చే పి ఆర్ సి కరువు భత్యానికి మొండి చేయి చూపేందుకే ఈ చట్టం అమల్లోకి తెస్తున్నారని పెన్షన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో ఎం. సీత కళ్యాణి, కేశవరెడ్డి, ఎం. అహల్యలక్ష్మి, పాండరయ్య, పుల్లారెడ్డి, ఎ ెంకట్ రెడ్డి, ఆన్వీ రెడ్డి, మారం రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# చెక్ బౌన్స్ కేసులో నిందితురాలికి పది లక్షల జరిమానా

**కోదాడ టౌన్,మార్చి25 ( ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని మొదటి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు చెక్ బౌన్స్ కేసులో బుధవారం తీర్పు వెలువరించింది. నిందితురాలు కొప్పుల కామేశ్వరమ్మ (భర్త అరె రవీందర్ రెడ్డి)కి రూ. 10 లక్షల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు. మునగాల మండలం నర్సింహాపురానికి చెందిన వేమూరి సత్యనారాయణ వద్ద 2017లో కామేశ్వరమ్మ రూ. 5 లక్షలు అప్పుగా తీసుకున్నారు. తిరిగి చెల్లించే క్రమంలో ఇచ్చిన చెక్కు బౌన్స్ కావడంతో బాధితుడు కోర్టును ఆశ్రయించారు. ఫిర్యాదుదారుని తరపున న్యాయవాది డి. నాగార్జున రావు వాదనలు వినిపించారు. తీసుకున్న మొత్తానికి రెట్టింపు (పది లక్షలు) చెల్లించాలని, లేనిపక్షంలో నాలుగు నెలల జైలు శిక్ష అనుభవించాలని జడ్జి ఆదేశించారు.

# యువత స్వశక్తితో ఎదగాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 25(ప్రజాజ్యోతి):యువత స్వశక్తితో ఎదిగి ఆదర్శంగా నిలవాలని ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వర టాకీస్ రోడ్డులో తరుణ్ ఆర్ట్స్ షాప్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ యూనియన్ సభ్యులు నసీర్ బాయ్, శ్రీను, అలీ, భవాని, మనో, కీర్తి సతీష్, విష్ణు, సత్తి తదితరులు పాల్గొన్నారు.



# మత్తుకు యువత బానిస కావొద్దు...



హాలియా,మార్చి25(ప్రజా జ్యోతి)

నేటి యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసకావద్దని వాటికి దూరంగా ఉండాలని సూర్యపేట జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త తెలుగు పండితుడు రాచకొండ ప్రభాకర్ పిలుపునిచ్చారు. బుధవారం హాలియా పట్టణంలోని బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో బ్రాహ్మణ వేషధారణతో ఆయన వినూత్నంగా పంచాంగ పఠనం చేస్తూ సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించక పోయినట్లయితే ప్రమాదాలకు గురికా వస్తుందని తెలిపారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉన్నట్లయితే సమాజంలో పేరు ప్రఖ్యాతలు పెరుగుతాయని చెప్పారు. క్రమశిక్షణ పట్టుదల ప్రణాళిక బద్ధంగా



విద్యార్థులు కష్టపడి చదువుకొని లక్ష్యాలను చేరుకుని సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభాకర్ చేపట్టిన వినూత్న ప్రచారం స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది.

# ఆన్ లైన్ యూరియా యాప్ రద్దు చేయాలి

## మహాసభలో రైతుల డిమాండ్

ఆలేరు మార్చి 25 ప్రజా జ్యోతి



రైతులు ఆన్ లైన్ లో యూరియా బుక్ చేసుకునే పద్ధతి తొలగించి పాత పద్ధతిలో రైతులకు యూరియా ఇవ్వాలని బుధవారం జరిగిన రైతు మహాసభలో రైతులు డిమాండ్ చేశారు .యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాసభ ఇన్ చార్జ్ అధికారి అశోక్ ఆధ్వర్యంలో జరిగింది ఈ మహాసభలో సంఘం సెక్రెటరీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు సంఘం పరిధిలో 23 గ్రామ పంచాయతీలు,ఒక మున్సిపాలిటీ వున్నాయని తెలిపారు 300 రూపాయల సభ్యత్వం మొత్తం 6658 మంది సభ్యులు 2,41,14,002 రూపాయలు వున్నాయని వివరించారు సంఘం నుండి 1704 మంది రైతులు 12,40,03,731 రూపాయలు పంట రుణాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు దీర్ఘ కాలిక ఋణాలు 253 మంది రైతులు9,95,28,891 రూపాయలు, సంఘం నుండి 39 మంది ఖా రుణాల కింద 10,77,121 రూపాయలు తీసుకున్నారని తెలిపారుఆలేరు, గొలనుకొండ,కొల్లూరు గోదాములలో ఎరువుల నిల్వలు ఆయన వివరించారు.ఈ సందర్భంగా రైతులు ఆప్ లైన్ యూరియా బుకింగ్ తొలగించాలని కోరారు.ఈ సభలో సిపిఐ నాయకులు చెక్క వెంకటేష్, మాజీ డైరెక్టర్లు గవ్వల నర్సింహులు, మల్లేష్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 25(ప్రజాజ్యోతి):సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలకు ఖరీదైన వైద్యం అందుతుందని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో 24 మంది లబ్ధిదారులకు రూ.926500 విలువైన చెక్ లను అందజేసి మాట్లాడారు.గత 20 నెలల్లో తమ తరుపున 98 మంది లబ్ధిదారులకు దాదాపు 4025500 రూపాయలు అందించామని తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలందరికీ ఆరోగ్య భద్రత కల్పించాలని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ పేరు మీద 1000 కోట్లకు పైగా నిధులను మంజూరు చేశారని తెలిపారు.సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేద ప్రజలకు ఒక వరం లాగా మారిందన్నారు.పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులకు అందిస్తామన్నారు.తమకు సహకరిస్తున్న ఎంపీ



రఘువీర్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల వారి కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి,జ్యోతి కరుణాకర్,వల్దాస్ దేవేందర్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌కు బీఎల్ఓలే కీలకం

– తహసీల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, మార్చి 25 (ప్రజాజ్యోతి):

ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో బీఎల్ఓల పాత్ర కీలకమని తహసీల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడుతూ, బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు నోటీసులు అందజేయాలని సూచించారు. డబుల్ ఓటర్లు, వలస కార్మికుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, మూడు నెలల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మాధురి, సత్యనారాయణ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ కోటేశ్వర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# 50 కిలోల బియ్యం అందజేత

ఆలేరు మార్చి 25 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన మాలి రంగారెడ్డి కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి బుధవారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, సర్పంచ్ జనగాం సుధారాణి, ఉప సర్పంచ్ దశరథ,ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచ్ శంకరయ్య, వార్డు సభ్యులు బిక్షపతి, లక్ష్మయ్య మల్లేష్ ఆంజనేయులు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్ మార్చి 25(ప్రజాజ్యోతి):రానున్న వేసవి కాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి సమస్య రాకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లో వేసవి కాలంలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా నివారణ చర్యలపై డిఆర్డిఓ, డిపిఓ, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూఎస్, మండల ప్రజా పరిషత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వేబెక్స్ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం గ్రామాలలో నీటి సమస్య లేకుండా అధికారులు కష్టపడి పని చేశారని అన్నారు.అదే విధంగా ఈ సంవత్సరం కూడా వేసవిలో గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఇంటికి సక్రమంగా నీటి సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఉన్న 9 వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల నుండి 818 అవాసాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.మిషన్ భగీరథ అధికారుల నివేదికల ప్రకారం గ్రీన్, ఎల్లో, ఆరెంజ్, రెడ్ కేటగిరీలుగా విభజించి నీటి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు.గ్రీన్ కేటగిరీలో రోజుకు ఒక్కో మనిషికి 100 లీటర్లు చొప్పున 692 అవాసాలకు, ఆరెంజ్ కేటగిరీలో రోజుకు 80 లీటర్ల చొప్పున 107 అవాసాలకు, ఎల్లో కేటగిరీలో రోజుకు 21 నుండి 55 లీటర్ల చొప్పున 11 అవాసాలకు, రెడ్ కేటగిరీ కింద 08 అవాసాలు ఉన్నాయని తెలిపారు.ఆరెంజ్, ఎల్లో,రెడ్ కేటగిరీలో ఉన్న అవాసాలను గ్రీన్ కేటగిరీలోకి మార్చేందుకు రూరల్ వాటర్ సప్లయ్, మిషన్ గ్రిడ్ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆరెంజ్, ఎల్లో, రెడ్ కేటగిరీలో ఉన్నా ఆవాసాల జాబితాను అన్ని మండలాలకు పంపించి నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ మంచినీటి సరఫరా సజావుగా జరిగేలా సంబంధిత శాఖ అధికారులు మండల, గ్రామాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. శనివారం వరకు అన్ని మండలాలలో 2026–27కు సంబంధించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్ తో పాటు ప్రత్యామ్నాయ చర్యలపై ప్రణాళికలు సిద్ధంగా ఉండాలన్నారు. పంపులు, పైప్ లైన్ లీకేజీలు, ఓహెచ్ ఆర్ లలో లీకేజీలను గుర్తించడం జరిగిందని తెలిపారు.అధికారులు ప్రయారిటీ కింద మోటర్ల రిపేర్లు, హ్యాండ్ పంపుల రిపేర్లు చేయించాలని, గ్రామ పంచాయితీ ట్రాక్టర్లు, ట్యాంకర్లు పని చేయాలని పేర్కొన్నారు.ఒకవేళ ఎక్కడైనా సరఫరా సమస్య తలెత్తినప్పుడు గ్రామ పంచాయితీ ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫరా చూసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయితీ స్థాయిలో క్లోరినైజేషన్ కోసం బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయితీకి మంచినీటి సహాయకుడిని నియమించి వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని వారు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఒక్కరోజు కూడా గ్రామాలకు మంచినీటి సరఫరా ఆగేది లేదని, ఇందుకోసం అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జడ్పీ సీఈవో శిరీష, డిపిఓ యాదగిరి, మిషన్ భగీరథ ఈఈ కరుణాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసరావు, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల ఫలితాల్లో ఆజాద్ కోచింగ్ సెంటర్ జయభేరి....!

**!!గురుకుల, నవోదయ ఫలితాల్లో ఆజాద్ కోచింగ్ సెంటర్ మామిళ్ళగూడెం ప్రభంజనం.!!**

**!! 92 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే 89 మందికి సీట్లు!!**

**!!ఇటీవల ప్రకటించిన నవోదయ ఫలితాల్లో జిల్లా 2 వ స్థానంతో పాటు, 24 సీట్లు కైవసం!!**

**!!హర్షం వ్యక్తం చేసిన యాజమాన్యం, విద్యార్థి తల్లిదండ్రులు!!**

**మోతె మర్చి 25 ( ప్రజా జ్యోతి ):**

తెలంగాణ ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్ష ఐదో తరగతి గాను మామిల్లగూడెం కేంద్రంలో నిర్వహించబడుతున్న ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించడం జరిగింది. ఇటీవల వెలువడిన నవోదయ ఫలితాల్లో కూడా జిల్లా స్థాయిలో రాంపురం గ్రామానికి చెందిన పూజిత్ అనే విద్యార్థి జిల్లా రెండవ ర్యాంకును కైవసం చేసున్నాడని, గత సంవత్సరం రుక్మాపూర్ సైనిక పాఠశాల ఫలితాల్లో కూడా రాష్ట్రస్థాయిలో ఐతగాని కుశల్ కుమార్ అనే విద్యార్థి స్టేట్ థర్డ్ ర్యాంకును కైవసం చేసుకున్నాడని, జిల్లాలో ఉన్న నవోదయ 80 సీట్లకు గాను ఏకంగా 24 సీట్లు కైవసం చేసుకున్న ఏకైక విద్యాసంస్థ ఆజాద్ అని చైర్మన్ జానిమియా గారు తెలియజేసారు.

నిన్న విడుదలైన గురుకుల ఫలితాల్లో మరొకసారి సంచలనం సృష్టించింది ఈ విద్యాసంస్థ. కోచింగ్ తీసుకున్న 92 మంది విద్యార్థులకు గాను ఏకంగా 89 మంది విద్యార్థులు వివిధ ప్రముఖ గురుకుల పాఠశాలలో సీట్లు సాధించడం హర్షించదగ్గ విషయమని పాఠశాల విద్యాసంస్థ తల్లిదండ్రులు సంతోషిస్తున్నారు. అంతేకాకుండా స్టేట్ స్కూల్ అయినటువంటి సర్వేలు గురుకుల పాఠశాల , చౌటుప్పల్, నాగార్జునసాగర్, రామన్నపేట్, తుంగతుర్తి వంటి ప్రముఖ జనరల్ గురుకుల పాఠశాలలో మంచి మెరిట్ మార్కులతో విద్యార్థులు ప్రవేశం పొందారని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ ఆజాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో బాణసంచా కాల్చి, శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి శాలువాలతో సత్కరించడం జరిగింది. ఇంతటి



ఘనమైన విజయం సాధించడానికి కారణమైన విద్యార్థి తల్లిదండ్రులకు తాము సదా రుణపడి ఉంటామని ఈ విజయపరంపర రాబోయే విద్యా సంవత్సరానికి కూడా ఇలాగే కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సీట్లు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, సహకరించిన తల్లిదండ్రులకు, కఠోర శ్రమ చేసిన ఉపాధ్యాయ బృందానికి ప్రతేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సైదుమియా ప్రిన్సిపల్ సఫియా, గురుకుల ఇంచార్జ్ వేముల రమేష్, ఉపాధ్యాయులు చాంద్ పాషా, గజ్జి సైదులు, మల్లేష్ , గోదా సునీల్ రెడ్డి, రాములు దోసపాటి, పుల్లయ్య పాల్గొన్నారు.

# తండ్రి కి తగ్గ కొడుకు

**చిన్ననాటి నుండే సేవ భావం నేర్పిస్తున్న తండ్రి**

**మొహమ్మద్ మొఖ్తార్ జన్మదిన సందర్భంగా విజ్ఞాన్ పాఠశాల లొ,నోట్ బుక్స్ పెన్సిల్స్ చాక్లెట్స్ పంపిణి**

**భువనగిరి,మార్చ్ 25**

(ప్రజాజ్యోతి)తండ్రికి తగ్గ కొడుకు ప్రముఖ జర్నలిస్ట్ సోషల్ యాక్టివిస్ట్ ఎండీ ఇస్తియాక్ అహ్మద్ కొడుకు,ఎల్కేజీ,నుండే సేవ




భావం అలవాటు,చేసుకున్న మహమ్మద్ మొఖ్తార్,అహ్మద్ పుట్టినరోజు సందర్భంగా తాను చదువు కుంటున్న,విజ్ఞాన్ పాఠశాల లొ తన తోటి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ,తండ్రికి తగ్గ కొడుకు చిన్న నాటి నుండి సేవా భావం కలిగిన మా పాఠశాల విద్యార్థి మొఖ్తర్ అహ్మద్ సేవలు ఎప్పటికి ఇలాగే,కొనసాగించాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ,పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతు అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని మనసారా దీవించారు. అదే విధంగా తమ పాఠశాల లొ విద్యార్థులకు చిన్ననాటి నుండే,సేవభావం కలిగి ఉండాలని ఇతరులకు సేవ చేసే గుణం, అలవర్చు కోవాలని నేర్పిస్తు న్నామని మానవ సేవే మాధవ సేవ అని అన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు - ఎస్సై పందిరి విష్ణు



నార్కట్ పల్లి, మార్చి 25 ( ప్రజా జ్యోతి): నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు నార్కట్పల్లి పట్టణ ఎస్సై. పందిరి విష్ణు, పోలీసు బలగాలతో పట్టణంలో కలియ తిరుగుతూ.. వాహనాలు నడుపుతున్న మైనర్లను గా 50 మందిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం వారికి ఇచ్చి, వాహనాలు నడుపుతున్న వారి తల్లిదండ్రులతో చర్చించి, మొదటిసారిగా మన్నించి, ఇకపై వాహనాలు నడుపుతున్న మైనలను కేసు నమోదు చేసి, నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రమేష్, సురేష్, ప్రియాంక, మంజుభాయ్ పాల్గొన్నారు.

# నాంపల్లి పీహెచ్సీలో ఈనెల 28న ఉచిత వైద్య శిబిరం

నాంపల్లి, మార్చి,25(ప్రజా జ్యోతి):ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిబిరంలో విశిష్ట వైద్యులచే గైనకాలజిస్ట్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, డెంటల్, ఆప్తమాలజీ మొదలైన విభాగాలు ఉచిత వైద్య శిబిరంలో ఉచిత పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయనున్నారు. మండలంలోని ప్రజలందరూ ఈ శిబిరానికి హాజరై, తమ ఆరోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు మరియు వైద్యం పొందగలరు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరడమైనది.

# స్పందన డిగ్రీ అండ్ పీజీ కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ కె.నరసింహ

**శ్రమయే విజయానికి మార్గం**

**ఉన్నత ప్రణాళికతో ముందుకు వెళ్లాలి**

**ఎంచుకున్న లక్ష్యంపై విషయ పరిజ్ఞానం సాధించాలి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 25(ప్రజాజ్యోతి):విజయానికి అడ్డదారులు ఉండవని, విజయం సాధించాలంటే శ్రమయే మార్గమని, విద్యార్థులు నిత్యం శ్రమించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రవి మహల్ లో డ్రీమ్స్ 2026 పేరిట జరిగిన స్పందన డిగ్రీ అండ్ పీజీ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎంచుకున్న లక్ష్యం సాధించడానికి మంచి ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, అంశాలపై విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. గొప్ప విజయాలు సాధించిన వారి విజయగాథలను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితాన్ని ఉద్దేశించి వివరించారు. మంచి భవిష్యత్తుపై యువత కలలు కనాలని, ఆ కలలను సాకారం చేయడం కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. కష్టపడి చదువుకునే సమయంలో యువత ఆకర్షణలకు గురై బంగారు భవిష్యత్తును కోల్పోవద్దని, చెడు అలవాట్లకు లోనూ కావద్దని పేర్కొన్నారు. శ్రమతో వచ్చే ఫలితం తృప్తినిస్తుందని, మంచి భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని అన్నారు. సరైన సమయంలో కష్టపడే వారు ఉన్నత స్థానాలకు చేరుతారని అన్నారు. యువత శ్రమించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. సమాజంలో ఉన్న సామాజిక అంశాల పట్ల, సామాజిక రుగ్మతల పట్ల యువత, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత అరైవ్ అలైవ్ ఉద్దేశ్యాన్ని విద్యార్థులకు వివరించారు. ముఖ్యమైన సమస్యలు ఉన్నాయని రోడ్డు ప్రమాదాల బారిన పడి చాలా మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. యువత దేశాభివృద్ధికి ఉపయోగపడే వనరు, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని,వాహనాలు నడిపేటప్పుడు నెమ్మదిగా వెళ్ళాలని, హెల్మెట్ ధరించాలన్నారు. సామాజిక అంశాలు, రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ, డ్రగ్స్ నిర్మూలన, సైబర్ మోసాల




నివారణలో యువత, విద్యార్థులు ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తీకుళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు,డైరెక్టర్లు వాసుదేవరావు ,వేణుగోపాలరావు,పులి అచ్యుతరామశర్మ,శ్రీనివాసరెడ్డి,నాగిరెడ్డి,వివిధ కళాశాల యాజమాన్యాలు మారం వెంకటరెడ్డి,యాదవ రెడ్డి,సత్యంబాబు,భగవాన్ రెడ్డి,బాల గౌడ్,అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి తండాలో సి.సి. రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

## రూ. 15 లక్షల ఉపాధి హామీ నిధులతో పనులు ప్రారంభం

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు సర్పంచ్ హాజీ నాయక్ కృతజ్ఞతలు

**కోదాడ రూరల్, మార్చి 25 ( ప్రజాజ్యోతి ):**

మండల పరిధిలోని కూచిపూడి తండా గ్రామ అభివృద్ధిలో భాగంగా బుధవారం నాడు నూతన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ హాజీ నాయక్ ఘనంగా శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రధాన రహదారి నుండి స్థానిక నర్సరీ వైపునకు సుమారు 395 మీటర్ల పొడవునా ఈ రహదారిని నిర్మించనున్నారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 15 లక్షల రూపాయల నిధులతో ఈ పనులను చేపట్టినట్లు సర్పంచ్ ఈ సందర్భంగా వెల్లడించారు.
?శంకుస్థాపన అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ హాజీ నాయక్ మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కూచిపూడి తండా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, నిధుల మంజూరులో సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో గ్రామంలోని మరిన్ని పెండింగ్ పనులను పూర్తి చేసి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
?ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ మునవర్ పాషా మాట్లాడుతూ,పనులను నాణ్యతతో, నిర్ణీత కాల



వ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సీతారాం రెడ్డి, ఉపసర్పంచ్ సీత మహాలక్ష్మి కుమార స్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముకుందు, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. వీరితో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని పనుల ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# బాలల పరిరక్షణ అందరి బాధ్యత



పెన్ పహాడ్ మండలం మార్చి 25(ప్రజా జ్యోతి):
గ్రామంలో బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతని బాలల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ బి. నాగరాజు, సోషల్ వర్కర్ వి. శ్రీలక్ష్మి అన్నారు .బుధవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకం ,బాలల చట్టాలపై గ్రామ సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్ అధ్యక్షతన అవగాహన కల్పించి వివిధ శాఖలతో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన, బాలలపై లైంగిక వేధింపులు నివారణ, బాలల దత్తత విధానం,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, అనాధ బాలల పరిరక్షణ, చట్టాలపై అవగాహన కల్పించారు. బాలల పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు.బాలలపై వేధింపులు దాడులు, అక్రమ రవాణా నిర్మూలన, జరిగినప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సమాచారం అందించాలని కోరారు అనంతరం వాల్పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దేవరం ప్రభాకర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ కే హనీఫా, చైల్డ్ లైన్ కేస్ వర్కర్ డి కిరణ్, ప్రధానోపాధ్యాయులు పి. వెంకన్న,ఎం సావిత్రి, ఎంఎల్ హెచ్ పీ ప్రియాంక, ఏఎన్ఎం జి మాధవి, వరికల్లు శ్రీను, వరికల్లు ప్రవీణ్, అధికారులు,బాలల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మేరీ మదర్ పాఠశాలలో యు కె జి పిల్లల సంబరాలు.

నాగారం మార్చి 25 ప్రజా జ్యోతి.
నాగారం మండల పరిధిలోని ఫణిగిరి మేరీ మధర్ పాఠశాలలో యు కె జి పిల్లల గ్రాడ్యుయేషన్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయులు నాగారం ఎస్ ఐ చిరంజీవి విచ్చేసి మాట్లాడుతూ పిల్లలు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఉపాధ్యాయులను, పెద్దలను గౌరవించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం 10 వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేస్తూ విద్యార్థులందరు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తాం అని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో డాన్స్, ఉపన్యాసం, యాంకరింగ్, వివిధ కార్యక్రమాలలో ప్రతిభ చూపిన యు కె జి పిల్లలను అబినందించారు.విద్యార్థులు వృద్దిలోకి రావాలంటే టీచర్ల




కృషి ఎంతో అవసరమని తెలుపుతూ, పూర్వ ప్రాధమిక విద్య బోదిస్తున్న టీచర్లను ప్రత్యేకంగా ప్రశంసించారు.అనంతరం ఈ విద్యా సంవత్సరం నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ సిస్టర్ రీనా జేవియర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ రోస్ మేరీ, సిస్టర్లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బాలబాలికలు యు కె జి పిల్లల యొక్క తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా : చైర్‌పర్సన్ పావని

చౌటుప్పల్, మార్చి 25 ( ప్రజా జ్యోతి ):
చౌటుప్పల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపి, ఆదర్శ మున్సిపాలిటీగా నిలబెడతామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మూగదాల పావని రమేష్ గౌడ్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన రెండో కౌన్సిల్ తొలి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులను మంజూరు చేయించి, పట్టణ రూపురేఖలు మారుస్తామని భరోసా ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా కౌన్సిల్ పనిచేస్తుందన్నారు పట్టణ పరిధిలోని పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు మరియు డ్రైనేజీ సమస్యలపై కౌన్సిలర్లు లేవనెత్తిన అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పట్టణ సుందరీకరణ పనులతో పాటు,



ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను చైర్‌పర్సన్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో అలసత్వం వహించరాదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారి నవీన్, మెడికల్ ఆఫీసర్ కాటమరాజు, అగ్రికల్చర్ అధికారి నాగరాజు, రెవెన్యూ అధికారి అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ దీప మరియు వివిధ వార్డుల కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# మద్య మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 25(ప్రజాజ్యోతి):ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రక్షణ అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం దీనిలో భాగంగా అరైవ్ – అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య అన్నారు.ఈరోజు సూర్యాపేట పట్టణ పోలీసులు ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పట్టణ సిఐ వెంకటయ్య వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని,నేరమని తెలిపారు.డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చని అన్నారు.ప్రయాణ సమయంలో వాహనాలు నడిపేవారు రోడ్డుపై పరిస్థితిని అంచనా వేసి ముందుకు సాగాలని తెలిపారు.నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపిన మధ్యమధ్యలో వాహనాలు నడిపిన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు.వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల ఎదుటివారి కూడా ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు.ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలీసు సూచనలను పాటించాలని అన్నారు.సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.



# కాపుగల్లు అంగనవాడి కేంద్రాల్లో 'ఆరోగ్య లక్ష్మి' కమిటీల ఏర్పాటు



**కోదాడ రూరల్, మార్చి 25( ప్రజాజ్యోతి) :**

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలోని 1, 2, 4 అంగనవాడి కేంద్రాలకు సంబంధించి 'ఆరోగ్య లక్ష్మి' కమిటీని బుధవారం ఉదయం గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు అధ్యక్షతన ఘనంగా ఏర్పాటు చేశారు.
?ఈ కమిటీ చైర్మన్‌గా గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ కార్యదర్శులుగా అంగనవాడి టీచర్లు తిరుమలమ్మ, నాగలక్ష్మి, మరియమ్మలను నియమించారు. అలాగే కమిటీ సభ్యులుగా రిటైర్డ్ ఉద్యోగి చిగురుపాటి వెంకటేశ్వర్లు, సైన్స్ టీచర్ వి. చంద్రశేఖర్లను ఎంపిక చేశారు.

**సరుకుల తనిఖీ మరియు అక్షరాభ్యాసం:**

కమిటీ నియామకం అనంతరం సర్పంచ్ అప్పారావు ఎంపీపీఎస్ పాఠశాల వంటగదిని సందర్శించి, పరిశుభ్రతను పరిశీలించారు. అంగనవాడి కేంద్రాల్లోని సరుకుల నిల్వలను తనిఖీ చేసి, గర్భిణీలకు, బాలింతలకు మరియు చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రెండో అంగనవాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు, ఆయా కేంద్రాల సహాయకులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామంలో మద్యపాన నిషేధం ఆదర్శనీయం

**పెన్ పహాడ్ మండలం మార్చి 25(ప్రజా జ్యోతి):**



మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామాన్ని సంపూర్ణ మద్య పాన నిషేధ గ్రామంగా కొనసాగిస్తామని గ్రామంలో ఎలాంటి బెల్ట్ షాపులు లేకుండా చేస్తామని గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేయడం ఆదర్శనీయమని,తెలంగాణ రాష్ట్ర సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు.ఈ నిర్ణయాన్ని కచ్చితంగా అమలు చేస్తే చుట్టూ ఉన్న గ్రామాలు కూడా ముందుకు వస్తాయని ఎక్కడో నెల్లూరు జిల్లాలో దూబగుంట గ్రామంలో రోషమ్మ అనే వృద్ధ మహిళ సారా వ్యతిరేక ఉద్యమం చేస్తే ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొత్తం అట్టుడికి పోయి గత మూడు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో సారాయి లేకుండా పోయిందని అలాగే చెట్ల ముకుందాపురం గ్రామాన్ని ఆదర్శగా తీసుకొని భవిష్యత్తులో మరిన్ని గ్రామాలు ముందుకు వచ్చి సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని అనేకమంది యువకుల మరియు పేదల ప్రాణాలు కాపాడాలని ఆర్థికంగా నష్టపోతున్న కుటుంబాలను ఆదుకోవాలని ఇందుకు చెట్ల ముకుందాపురం గ్రామం ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలలోని యువకులు మహిళలు చైతన్యవంతమై బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఉద్యమాల ముందు ఎంతటి వారైనా తల వంచుకోవాల్సిందేనని ఎప్పుడు సిద్ధంగా ఉంటారని ॥ ఆయన అన్నారు

# పెట్రోలు రాదంటూ పుకార్లు... బంకులపై ఎగబడిన జనాలు..!

## చేతులెత్తేసిన బంకులు.. నో స్టాక్ బోర్డులు..!!

**మిర్యాలగూడ,మార్చి 25,( ప్రజాజ్యోతి ):**

యుద్ధం ఆగటం లేదు.. పెట్రోలు ఇక రాదు.. బంకులు బంద్ అవుతాయి..అంటూ సాగిన పుకార్లు దావానముల వ్యాపించడంతో.. ఆందోళన చెందిన ప్రజలు ఒక్కసారిగా బంకులకు పరుగులెత్తారు.. వాహనాలతో పాటు బాటిళ్లు..క్యాన్లు..



డ్రమ్ములలో ఆయిల్స్ నింపుకు వెళ్లారు.. ఒక్కసారిగా వచ్చి పడిన జనాలతో బంకులో నిల్వలు అయిపోవడం తో..యజమానులు చేతులెత్తేశారు.. నో స్టాక్ బోర్డులు పెట్టి ముఖం చాటేశారు. దీంతో మిర్యాలగూడ లో పెట్రోల్ బంకులన్నీ నిర్మానుష్యంగా వెలవెలబోయాయి. పచ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయిల్ నడుమ కొనసాగుతున్న యుద్ధం 25 రోజులుగా ముగియకపోవడంతో ఇంధన సరఫరాలో అంతరాయం కలగవచ్చనే పుకార్లు విస్తృతంగా






వ్యాపించడంతో ఆందోళన చెందిన వాహనదారులు పెట్రోల్ డీజిల్ లను నిల్వ చేసుకునేందుకు పెట్రోల్ బంకుల వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. కిలోమీటర్ల మేర బారులు తీరాయి. ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంధన నిల్వలు సరిపడా ఉన్నాయని,ఇంధన సరఫరా లో ఎటువంటి లోపాలు లేవని, యధావిధిగా సరఫరా జరుగుతుందని ప్రకటించినప్పటికీ ప్రభుత్వాల మాటలు పట్టించుకోని ప్రజలు పుకార్లను నమ్మి ఒక్కసారిగా బంకులపై ఎగబడ్డారు. విపరీతమైన రద్దీతో బంకుల్లో ఉన్న స్టాక్ అంతా గంటల వ్యవధిలోని మాయమైపోయింది. దీంతో చేసేదేమీ లేక యాజమాన్యాలు చేతులెత్తేశాయి. నో స్టాక్ బోర్డులు పెట్టి బంకులకు పిరామం ప్రకటించారు. దీంతో మిర్యాలగూడ పట్టణంలోని అనేక పెట్రోల్ బంకులు నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**రాజీయే రాజమార్గం.. సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 25(ప్రజాజ్యోతి):మార్చి 28 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా క్షేత్ర స్థాయి పోలీసు అధికారులతో ఎస్పీ నరసింహ తన కర్యాలయం నుండి ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు సూచనలు,సలహాలు అందించారు.రాజి పడదగిన కేసులను గుర్తించి కేసుల్లో ఉన్న ఇరు వర్గాల వారికి అవగాహన కల్పించాలని,దీని సద్వినియోగం చేసుకుని ఎక్కువమొత్తంలో కేసులను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని



తెలిపారు.జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన,ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు.రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదాలు,ఆస్తి విభజన కేసులు,వైవాహిక జీవితం ఁ కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు,డ్రంకన్ డ్రైవ్,మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు,చెక్ బౌన్స్ కేసులు,బ్యాంకు రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు.కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు.న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

# కోయ్యలగూడెంలో ఆధ్యాత్మిక పరిమళం

**వైభవంగా గాయత్రీ దేవి యజ్ఞం**

**చౌటుప్పల్, మర్చి 25 ( ప్రజా జ్యోతి )**

శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని కోయ్యలగూడెం గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామంలోని శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో బుధవారం గాయత్రీ దేవి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. ?అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు కొలను



మధుసూదన్ ఆధ్వర్యంలో గాయత్రీ దేవి యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. హోమగుండం నుంచి వెలువడిన వేద మంత్రాల ధ్వనితో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపించాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# సమస్యలు తీర్చమంటే... అరెస్టు చేస్తారా..?

**అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు**

**– ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్**

**మిర్యాలగూడ, మార్చి 25, ( ప్రజాజ్యోతి ):**

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరితే అరెస్టు చేస్తారా, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ముడావత్ జగన్ . బుధవారం జరిగే ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లనీయకుండా మిర్యాలగూడ రూరల్ పోలీసులు




ముందస్తు అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 20 శాతం కేటాయింపు చేయాలన్నారు. అన్ని గురుకులాలు, సంక్షేమ వసతిగృహాలు, కళాశాలలకు స్వంత భవనాలు నిర్మించాల న్నారు.రాష్ట్ర యూనివర్సి టీ లలో ఎన్ఇపి – 2020 అమలు నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలన్నారు. రాష్ట్ర యూనివర్సిటీలలో ఖాళీ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. వసతిగృహ విద్యార్థులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద బకాయిలు విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం – 2020 అమలు కాకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంగా జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్నారు. అరెస్టయిన వారిలో బన్నీ, గోపి, రెహన్, ఇర్ఫాన్, గణేష్, నాయకులు ఉన్నారు.

# చిల్పకుంట్ల మిషన్ భగీరథను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్

**నూతనకల్.. మార్చి 25 (ప్రజా జ్యోతి):**

రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజ స్ నందులాల్ పవర్ అన్నారు.. బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో మిషన్ భగీరథ ప్లాంటును పరిశీలించి మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో గ్రామాలలో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి త్వరగా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ అరుణాకర్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత ఏ ఈ అశోక్ పంచాయతీ కార్యదర్శి గంగరాజు తదితరులు పాల్గొన్నారు



# దశాబ్దాల కల సాకారం:

## కొత్తూరు దారి ఇక 'సీసీ' మయం!

## రూ. 15 లక్షల వ్యయంతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ లిక్కి

**కోదాడ రూరల్, మార్చి 25 (ప్రజాజ్యోతి):**

కొత్తూరు గ్రామస్తుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. ఎండకాలంలో దుమ్ముతో, వానాకాలంలో బురదతో నరకప్రాయంగా మారిన కొత్తూరు రహదారి ఇకపై సుగమంగా మారబోతోంది. స్మశానవాటిక నుంచి కొత్తూరు వరకు సుమారు రూ. 15 లక్షల భారీ వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ లిక్కి గురువమ్మ వెంకటయ్య ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు.?రైతులకు, ప్రజలకు తీరనున్న కష్టాలు ?శంకుస్థాపన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, కొత్తూరు దారి చిన్న వర్షానికే దెబ్బతిని ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే పట్టుదలతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో అటు సాధారణ ప్రజలకే కాకుండా, పొలాలకు వెళ్లే రైతులకు కూడా రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు.?రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, దశాబ్దాల పాటు ఈ రహదారి చెక్కుచెదరకుండా ఉండేలా చూడాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సర్పంచ్ సూచించారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్న తరుణంలో, నిర్మించిన రోడ్లను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క గ్రామస్థుడిపై ఉందని ఆమె గుర్తు చేశారు.ముఖ్యంగా రైతులు తమ పొలం పనుల కోసం వాడే కేజీ వీల్స్ ఉన్న ట్రాక్టర్లను కొత్తగా నిర్మిస్తున్న సీసీ రోడ్లపై నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తద్వారా రోడ్డు త్వరగా పాడవకుండా చూసుకోవాలని ఆమె ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

### అభివృద్ధిలో ఆదర్శంగా తొగర్రాయి

గామాభివృద్ధి కోసం ప్రజల సహకారం అత్యవసరమని, గ్రామ పెద్దలు, యువత కలిసి ముందుకు వస్తే తొగర్రాయి గ్రామం



మండలంలోనే అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జడ వెంకటేష్, దేవాలయ కమిటీ చైర్మన్ పగిడిమర్రి మదన్ మోహన్ రావు, యాదా శ్రీనివాసరావు, సరస్వతి, ఉప సర్పంచ్ ఉమామహేశ్వరి శ్రీనివాస్, వార్డు సభ్యులు వినోద్, నరేష్, పుణ్యవతి నాగేశ్వరావు, కనకలక్ష్మి, కొండలు, కిషోర్, సంధ్య, చిన్న వీరయ్య, ఏడుకొండలు, గ్రామ పెద్దలు యాదా వెంకన్న, కన్నేబోయిన వెంకన్న, వెంకయ్య, కాసాని పుల్లయ్య, కాశయ్య, పి శ్రీనివాసరావు, పి రామారావు, శ్రీను, నాగేశ్వరావు, కృష్ణయ్య, చిరంజీవి మరియు యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణ సేవ సంఘం విద్యార్థి వసతి గృహ నిధుల దుర్వినియోగం

## నిందితులకు 6 నెలల జైలు శిక్ష, జరినామా

**నల్గొండ మార్చి 25 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ పట్టణంలోని నాయీబ్రాహ్మణ సేవ సంఘం రిజిస్టర్ నం.500/82 కు చెందిన విద్యార్థి వసతి గృహానికి సంబంధించిన నిధులను దుర్వినియోగం చేసిన కేసులో నల్లగొండ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి నిందితులకు శిక్ష విధించినట్లు నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నేలపట్ల రమేష్ తెలిపారు. బుధవారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ . నాయి బ్రాహ్మణ సంఘం నిధులు ఏడు లక్షల 35 వేల రూపాయలు దుర్వినియోగం చేశారని వారిపై చర్య తీసుకోవాలని నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ జరపగా

నయీబ్రాహ్మణ సేవ సంఘం విద్యార్థి వసతి గృహానికి చెందిన రూ.7,35,000/– మొత్తాన్ని సంబంధిత రికార్డులను దుర్వినియోగం చేస్తూ వేరొక సంఘం యొక్క బ్యాంకు ఖాతాకు బదిలీ చేసినట్లు విచారణలో నిర్ధారణ అయిందని తెలిపారుఈ కేసులో నిందితులుగా ఉన్న.సికిలంబట్ల యాదగిరి,.కంది మట్టపల్లి,కనుగుల అంజయ్య,నాంపల్లి శ్రీనివాస్,.గజవెల్లి సత్యం,యెలుగుబెల్లి కృష్ణమూర్తిఎటికల శ్రీనివాస్ అనే ఏడుగురు నిందితులను కోర్టు దోషులుగా తేల్చి, భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 420 కింద 6 నెలల సాధారణ కారాగార శిక్ష విధించడంతో పాటు ప్రతి ఒక్కరికి రూ.500/– జరిమానా విధించినట్లు తెలిపారు జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుందని అలాగే ఐపిసి సెక్షన్ 417 కింద ప్రతి నిందితునికి రూ.1000/– జరిమానా విధించగా, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుందన్నారు.

ఈ విధంగా మొత్తం గా నిందితులకు 6 నెలల జైలు శిక్షతో పాటు మొత్తం రూ.10,500/– జరిమానా విధించబడిందని తెలిపారు కేసును దర్యాప్తు చేసి దోషులకు శిక్ష పడే విధంగా చేసిన పోలీసులకు కోర్టు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నేలపట్ల సత్యనారాయణ కంది సూర్యనారాయణ నేలపట్ల రామయ్య నేలపట్ల రఘునాథం పగిడిపాల చంద్రయ్య చింతకుంట్ల చంద్రం దుగ్యాల లక్ష్మీనారాయణ కందిగిరి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాముని ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల మార్చి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల పట్టణంలో శివాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలకు ఘనంగా



నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశము ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ ఆలయ చైర్మన్ రంగా వెంకన్న అనంతరం మాట్లాడుతూ శ్రీరామనవమి ఉత్సవాలకు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు వేముల వీరేశం ను ఆహ్వానించడం జరిగింది అలాగే ఆలయంలో నూతనంగా నిర్మించిన ఆలయ గోపురానీ ఆవిష్కరించాలని కోరనైనది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఎంసీ మాజీ చైర్మన్ పందిరి శ్రీనివాస్, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, జడల చిన్న మల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, జనగాం అంజయ్య గౌడ్, బూరుగు కృష్ణయ్య మెట్టు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై అజ్మీరా రమేష్

**కొండమల్లేపల్లి,మర్చి 25,(ప్రజాజ్యోతి):**

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్న సైబర్ నేరగాళ్లు స్మార్ట్‌ఫోన్లకు అనుమానాస్పద లింకులు పంపుతున్నారని, వాటిని ఓపెన్ చేస్తే ఆర్థిక నష్టం కలుగుతుందని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడుపుతున్నప్పుడు ఫోన్ వినియోగించకూడదని సూచించారు. యుక్తవయసులోని పిల్లలు స్మార్ట్‌ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, తల్లిదండ్రులు పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ వహించాలని అన్నారు. స్మార్ట్‌ఫోన్ వాడకం వల్ల ఉపయోగాల కంటే అనర్థాలు పెరుగుతున్నాయని, మనుషుల మధ్య ప్రేమానురాగాలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. బాల్య వివాహాలు చేయకూడదని, అవి అనేక అనర్థాలకు దారి తీస్తాయని తెలిపారు. మండల పరిధిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమందిలో మార్పు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు ఎదురైన తర్వాత బాధపడటానికి బదులుగా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమమని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్న అడిశర్లపల్లి సర్పంచ్ పందుల వెంకటయ్య, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, రాము, పాండు, పేర్వాల వెంకటయ్య, శోభన్, వెంకటయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి బ్రహ్మోత్సవాల ఆహ్వానం

**చౌటుప్పల్, మార్చి 25 (ప్రజా జ్యోతి):**

కొయ్యలగూడెంలో వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి 45వ వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిశారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, స్వామివారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా



నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెల్ల పవన్ కుమార్, కో–కన్వీనర్ పొట్టబత్ని పురుషోత్తం, గుర్రం సత్తి రెడ్డి, గుర్రం రాఘవేంద్ర, బోనగిరి గిరిష్ తదితరులు పాల్గొన్నారు.

# దామరచర్ల లో ముగిసిన ' ఉపాధి 'సోషల్ ఆడిట్

**239 పనులు, 5.56 కోట్ల నిధులు**

**1.2 లక్షల రికవరీ, 20 వేలు జరిమానా విధింపు**

**దామరచర్ల, మార్చి 25,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం ఉపాధి హామీ పథకం పనులపై (సోషల్ ఆడిట్ )సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. దామరచర్ల మండలంలో ఉపాధి హామీ పథకం లో 14 వ,విడత 2024–25 సంవత్సరానికి గాను 5 కోట్ల 56 లక్షల రూపాయలకు సంబంధించి మొత్తం 239 పనులకు గత 15 రోజులుగా అన్ని గ్రామ పంచాయతీలలో సోషల్ ఆడిట్ బృందం ఆడిట్ నిర్వహించడం జరిగింది. సోషల్ ఆడిట్ ప్రజా వేదిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో నీ రైతు వేదిక లో నిర్వహించడం జరిగింది. మొత్తం పనులలోజరిగిన చిన్న చిన్న పొరపాట్లకు టెక్నికల్ అసిస్టెంట్ లు,పంచాయతీ సెక్రెటరీ లు,ఫీల్డ్




అసిస్టెంట్ల పై 20,000 రూపాయలు పెనాల్టీని విధించడం తోపాటు, 1,01,797 రూపాయలు రికవరీని నిర్ధారించడం జరిగింది. సోషల్ ఆడిట్ ప్రజా వేదిక కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై .శేఖర్ రెడ్డి, అంబుడ్స్ మెన్ ఎండీ గౌరీ , జిల్లా విజిలెన్స్ అసిస్టెంట్ మేనేజర్ పి.గౌతమి లు హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఇంకా ఎం ఎస్ ఓ పత్యా నాయక్, ఎంపిడిఓ ఆర్. అలివేలు మంగమ్మ , క్లస్టర్ ఎపిడి బాలకృష్ణ , ఎంపీవో అశోక్ , సూపరిండెంట్ మూర్తి ,ఎపివో బి .నాగేశ్వరావు , టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు ఫీల్డ్ అసిస్టెంట్ లు, సర్పంచులు, సోషల్ ఆడిట్ బృందం సభ్యులు హాజరయ్యారు .

# పశువులకు తప్పనిసరిగా గాలి కుట్టు నివారణ టీకా వేయించాలి .. సర్పంచ్ ఆవుల సుందర్

చిట్యాల మార్చి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): పశువుల ఆరోగ్యం విషయంలో రైతులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి అని చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో బుధవారం నాడు పశువులకు గాలి కుట్టు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశుగ్రాస రక్షణ పశువుల ఆరోగ్య సంరక్షణ పథకంలో భాగంగా పశువైద్య శాఖ



ఆధ్వర్యంలో గ్రామంలోని పశువులకు టీకాలు వేయడం జరిగింది అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పశువులకు సోకే అత్యంత ప్రమాదకరమైన గాలి కొట్టు వ్యాధిని అరికట్టేందుకు టీకాలు ఏకైక మార్గం అని పేర్కొన్నారు ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించి పచ్చ సంపదను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డా మల్లారెడ్డి, ఎడ్ల శ్రీశైలం, మెట్టు నరసింహ, మెట్టు వెంకటేష్,బొజ్జ బుచ్చయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారున్నికి రూ10,016 అందజేసిన పల్లపు బుద్ధుడు

చిట్యాల మార్చి 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో చెరుకు సైదమ్మ సైదులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు పాల్గొని ఇందిరమ్మ లబ్ధిదారులైనటువంటి చెరుకు సైదమ్మ సైదులు ను శాలువాతో సత్కరించి పదివేల పదహారు రూపాయలను బహుమతిగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కళ నిజం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలలో ఆనందపు వెలుగులు నింపుతుందని అన్నారు. అనంతరం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం



**నల్గొండ మార్చి 25 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 6వ డివిజన్ ఎ.ఆర్.నగర్ కు చెందిన పెయింటర్ కృష్ణప్రసాద్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లు ఈరోజు గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, పృథ్వీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కర్నాటి కరుణాకర్ రెడ్డి ఇందిరమ్మ ఇంటిని సందర్శించి నూతన గృహప్రవేశం చేసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# గురుకుల పాఠశాలకు 15 మంది విద్యార్థులు ఎంపిక

చిట్యాల మార్చి 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి): గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో చేరేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరిలో నిర్వహించిన టీజీ సెట్ 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలలో చిట్యాల



మండలం గుండ్రంపల్లి గ్రామంలో వివేకానంద విద్యానికేత న్ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు అర్హత సాధించి వివిధ గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ దోర్నాల శివ తెలిపారు. ఈ సందర్భంగా ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కోయగుర శివ చరణ్, బోడిగే ఉపేక్ష, కంకల శ్రేష్టి, జోగు గహణ, మారగోని అక్షర, అరిగెల నిఖిల్, ఉయ్యాల నిహల్, సుక్క అశ్విత, కళ్లెం మోక్షిత్, నమ్ముల నిషిత్, కోయగుర శ్రీలేఖ, బొడిగె సాన్వి, మైల సాహితి, రాచకొండ మౌర్య, పగడాల సాయి చైతన్యలను ఆయన ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మర్రి రామలింగం, శశిరేఖ, సౌమ్య, శ్రేయ పాల్గొన్నారు.

## గౌండ్రియాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులను అభినందించిన సూర్యాపేట డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ అశోక్

అనంతగిరి మార్చి 25 (ప్రజాజ్యోతి): సూర్యాపేటలో జరిగిన జిల్లా స్థాయి నమూనా ఐక్యరాజ్యసమితి (ఏం.యు.ఎన్) మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం లో గౌండ్రియాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రతినిధులుగా



వ్యవహరించారు. ఈసందర్భంగా, ఇరాన్ యుద్ధం,వాతావరణ మార్పులు, మానవ హక్కులు, పేదరికం, సుస్థిర ఇంధనాలు, జీవ వైవిధ్యం వంటి సుస్థిరాభివృద్ధి అంశాలపై ప్రసంగించారు. ఈ అంశము పై జిల్లా వ్యాప్తంగా 13 పాఠశాలలు పాల్గొనగా, గౌండ్రియాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి డిఇఓ అశోక్ చేత ప్రశంశలు అందుకున్నారు.

# వాలిడేషన్ యాక్ట్ -2025 ను రద్దు చేయాలంటూ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు

**మిర్యాలగూడ,మార్చి 25, ( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులు,ఉపాధ్యాయులు, అధికారులకు గొడ్డలి పెట్టయిన వాలిడేషన్ యాక్ట్ -2025 ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతిపత్రం అందజేశారు. ముందుగా నల్లబాడ్జిలు ధరించి బుధవారంఅసోసియేషన్ కార్యాలయం నుండి సబ్ కలెక్టరేట్ వరకు నిర్వహించి బైక్ ర్యాలీ నిర్వహించి,ధర్నా చేశారు. ఈ సందర్భంగా అసోసియేట్ అధ్యక్షుడు హేమసుందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు బి.శేషు, సిహెచ్.గోపయ్య ఉపాధ్యక్షుడు పీడీ ఏడ్విన్ లు మాట్లాడుతూ నూతన చట్టం వల్ల పెన్షనర్లకు భారీ నష్టమని ఎలాంటి లబ్ది చేకూరదని అన్నారు. పెన్షన్ అనేది సామాజిక భద్రత అని, ఇదే విషయం న్యాయస్థానం కూడ పేర్కొన్నదని దీనికి భిన్నంగా చట్టం ఉన్నదన్నారు. వెంటనే చట్టం రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎల్. రమేష్, జిల్లా ప్రచార కార్యదర్శి ఎస్.వెంకట్ రెడ్డి,



బి. కృష్ణారెడ్డి, ఏడుకొండలు, జానకిరాములు, ఎ. సత్యనారాయరెడ్డి, యాదగిరిరెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు కె.సత్యనారాయణ, ఎండి.యూసుఫ్ లు పాల్గొన్నారు.

# సీఎం ఛాంబర్ లో రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ ఆర్ కృష్ణన్న పల్లగొర్ల మోడీ రాందేవ్



నార్కట్ పల్లి, మార్చి 25 ( ప్రజా జ్యోతి): అసెంబ్లీ సీఎం చాంబర్లో సీఎం రేవంత్ రెడ్డిని బి సి జి ఎస్ చైర్మన్ రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్ల గొర్ల మోదీ రాందేవ్ సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసి పలు విషయాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరుతూ, విద్యార్థుల కు రావలసిన ఫీజు బకాయి లు విడుదల చేయాలని, సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలుపుతూ, ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేశం, జిల్లా పెల్లి అంజి, పి సతీష్ పాల్గొన్నారు.

# ఇందన కొరత నివారణా చర్యలు చేపట్టాలి

**- టిఆర్ఎస్ నాయకుడు తిరందాసు విష్ణు**

**మిర్యాలగూడ,మార్చి 25, ( ప్రజాజ్యోతి ):**

పెట్రోల్, డీజిల్ కొరత లేకుంటే బంకుల యాజమాన్యం నో స్టాక్ అంటూ ఎందుకు బోర్డులు పెట్టి మూసుకున్నారని బిఆర్ఎస్ నాయకుడు తిరందాసు విష్ణు ప్రశ్నించారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ పెట్రోల్ కొరత కారణంగా సగం బంకులు నో స్టాక్ బోర్డు పెట్టి ఉన్నాయి. సగం బంకుల వద్ద విపరీతమైన రద్దీ నెలకొందని ఆయన అన్నారు. తక్షణమే పౌర సరఫరాల శాఖ అధికారులు స్పందించి అన్ని బంకుల్లో పెట్రోలు, డిజీల్ కొరత లేకుండా చూడాలన్నారు. పెట్రోల్ కొరత వల్ల మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెట్రోల్ కొరతను నివారించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



# విధుల కేటాయింపులో పారదర్శకత పాటించాలి: టిఎస్ యుటిఎఫ్

చిట్యాల మార్చి 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి): జనగణన 2027 సందర్భంగా ఉపాధ్యాయులకు విధుల కేటాయింపులో పారదర్శకత పాటించాలని మండల తహసీల్దార్ విజయకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు నాగయ్య, కార్యదర్శి గడగోడు సతీష్ లు మాట్లాడుతూ జనగణన వంటి కీలక ప్రభుత్వ కార్యక్రమాలలో ఉపాధ్యాయుల విధుల కేటాయింపు పూర్తిగా నిబంధనల మేరకు,సీనియారిటీ ఆధారంగా చేయాలని కోరారు. ఎలాంటి అక్రమాలు, పక్షపాతం లేకుండా సమానత్వంతో బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పారదర్శక విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## బాల్య స్నేహితురాలికి ఆర్థిక చేయూత

చిట్యాల మార్చి 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల



మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో 2002-03 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న తమ తోటి స్నేహితురాలు సుర్కంటి శోభ భర్త ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు తమ స్నేహితురాలికి ధైర్యాన్నిచ్చి అండగా నిలవాలనుకున్నారు.అనుకున్నదే తడవుగా తమకి తోచినంత నగదును సమకూర్చి 60వేల రూపాయలను స్నేహితురాలికి అందజేసి భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్న అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## సాగర్ బీసీ గురుకులంలో మెగా వైద్య శిబిరం

### 600 మంది విద్యార్థులకు నిపుణులైన డాక్టర్లతో పరీక్షలు

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో వైద్య పరీక్షలు

**నాగార్జునసాగర్,మార్చి 25 ప్రజా జ్యోతి**

గురుకుల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



సారించింది.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు, నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు,ప్రిన్సిపల్ రవికుమార్ సమక్షంలో వైద్యాధికారులు ఈ శిబిరాన్ని ప్రారంభించారు.సుమారు 600 మంది విద్యార్థులకు ఒకే చోట మూడు రకాల ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించరు డాక్టర్ మంగుతా (పీడియాట్రీషియన్) విద్యార్థుల ఎదుగుదల,పోషకాహార లోపాలపై పరీక్షలు చేశారు.కంటి నిపుణులు డాక్టర్ మానస ఆధ్వర్యంలో విద్యార్థులకు దృష్టి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి సూచనలు ఇచ్చారు.డాక్టర్ నాగజ్యోతి ఆధ్వర్యంలో దంతాల ఆరోగ్యం మరియు నోటి పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులకు కేవలం పరీక్షలే కాకుండా,వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు రాంబాబు,రజితలతో పాటు హెల్త్ సూపర్వైజర్ రజిని,సిబ్బంది సునీత,లలిత తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియా కోరల్లో గుట్టలు కొండలు గుల్ల.

### ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోని మైనింగ్ రెవెన్యూ యంత్రాంగాలు

### పర్యావరణానికి పొంచి ఉన్న ముప్పు అని తెలిసి కూడా వెనకడుగు తగునా.

### ఇదేం రాజ్యం ఇదేం పాలన...? అంటూ అసహనం వ్యక్తం చేస్తున్న పర్యావరణ వేత్తలు రైతులు

**చిలుకూరు మార్చి 25:( ప్రజా జ్యోతి )**

ఒకప్పుడు పచ్చని చెట్లతో గుట్టలతో కలకల్లాడిన ప్రాంతాలు నేడు కనుమరుగవుతున్నాయనే అనేది నిజమైనప్పటి కి ప్రకృతి ప్రసాదించిన సహజ వరులను సంపదను ప్రభుత్వ ఖజానాకు



గండి కొట్టి నిత్యం లక్షల రూపాయల వ్యాపారం నిర్వహిస్తున్న గాని మైనింగ్ శాఖ అధికారులు రెవిన్యూ యంత్రాంగాలు పెద్దగా పట్టించుకోకపోవడం విశేషం . ఇదే అదునుగా భావించిన మట్టి మాఫియా యథైచ్ఛగా దోసుకుంటుంది, గ్రామాల సమీపంలోని కొండలు గట్లు కనుమరుగవుతుంటే, పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం మాత్రం గాడ నిద్రలో మునిగిపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం బేతావోల్ కొండాపురం సరిహద్దులో ఉన్న కొండలు, గుట్టల్లో మైనింగ్ మాఫియా అక్రమ తవ్వకాలు చేపట్టి ధనర్జనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు, గుట్టల మైనింగ్ మాఫియా పర్యావరణాన్ని ప్రభుత్వ ఆదాయాన్ని దెబ్బతీస్తూ అక్రమ మట్టి గ్రావెల్ ఇసుక రాతి క్వారీ యింగ్ కు పాల్పడుతుంది, అనుమతులు లేకుండా నిబంధనలకు నిరుద్యోగంగా గనులను తవ్వడం నకిలీ పత్రాలతో ఖనిజాన్ని రవాణా చేయడం ఈ



మాఫియా ప్రధాన కార్యకల్పాలు, అనుమతించిన పరిమాణం కంటే ఎక్కువ తవ్వడం లేదా పర్మిషన్ లేని ప్రదేశాల్లో నదులు కొండలు తవ్వకాలు జరపడం, నిర్మాణ రంగంలో మట్టికి గ్రవెల్ కు ఉన్న డిమాండ్ ను ఆసరా గా చేసుకొని మాఫియా రెచ్చిపోతుంది, అనుమతులు ఉన్నావి కొద్దిపాటికే అయినా వందల అడుగుల లోతుకు తవ్వేస్తూ కొండల రూపురేఖలను మార్చేస్తున్నారు, ఈ క్రమంలో సహజ సిద్ధమైన నీటి ప్రవాహ మార్గాలు వాగులు, వంకలు పూడి పోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు వాపోతున్నారు, ఇంత జరుగుతున్న రెవెన్యూ మైనింగ్ అటవీశాఖ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు, పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా మైనింగ్ మాఫియా వ్యవహరిస్తుందని, ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి వన సంరక్షణ కోసం భూములను కేటాయిస్తుంది మొక్కలు నాటి అడవులను పెంచాలని చూస్తుంటే మాఫియా మాత్రం ఆ గుట్టల పై కన్నేసింది, చెట్లను వేళ్లతో సహా పైకిలించి అడుగున ఉన్న మట్టిని గ్రావెల్ ను తవ్వేస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు చేపట్టాలని బేతవోలు యువకులు స్థానికులు కోరుతున్నారు,

